సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

సోమవారం । 20 । నవంబర్ । 2023



సెస్సు.. లెస్సు!
సెస్సు చెల్లింపులో స్థానిక సంస్థల ఉదాసీనత గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి అడ్డంకిగా మారింది.
8లో



టమాట కిలో రూ.22
కక్కలపల్లి మండీలో ఆదివారం కిలో టమాట గరిష్ట ధర రూ.22 పలికింది. కనిష్టం రూ.8, సరాసరి రూ.12 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం
35.2°/ 19.3°

జిల్లాలో ఆదివారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమైంది. ఉదయం పూట చలి వాతావరణం నెలకొంది. ఈశాన్యం దిశగా గాలులు గంటకు 4 నుంచి 6 కిలో మీటర్ల వేగంతో వీచాయి.

న్యూస్‌రీల్

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షునిగా రాము



రాముకు నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

పుట్టపర్తి టౌన్‌: శ్రీసత్యసాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా జేపీకే రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని వాసవీ నివాస్‌లో సంఘ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు ఆయనకు పూలమాలలు, శాలువలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడతానన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్‌ విభాగం అధ్యక్షుడు కోటా సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు వంకదారి వెంకటేశ్వర్లు, నాయకులు రామ్‌కుమార్‌, మనోజ్‌కుమార్‌, వరప్రసాద్‌, రామ్‌ప్రసాద్‌ తదితరులున్నారు.

నేడు కలెక్టరేట్‌లో ‘స్పందన’

పుట్టపర్తి అర్బన్‌: కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా స్థాయి ‘స్పందన’ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్‌ అరుణ్‌బాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. పెనుకొండ సబ్‌ కలెక్టర్‌ కార్యాలయం, ధర్మవరం, కదిరి ఆర్డీఓ కార్యాలయాలు, మండల స్థాయిలోనూ ఉదయం 10 గంటలకు ‘స్పందన’ ప్రారంభమవుతుందన్నారు.

ఎస్పీ కార్యాలయంలోనూ..
పుట్టపర్తి టౌన్‌: జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌ హాల్లో సోమవారం ‘స్పందన’ ఉంటుంది. ఈ మేరకు పోలీసు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎస్పీ మాధవ రెడ్డికి సమస్యలపై ఫిర్యాదు చేసుకోవచ్చు.

నేటి నుంచి ప్రపంచ వారసత్వ వారోత్సవాలు

అనంతపురం కల్చరల్‌: ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకూ అనంతపురం వేదికగా ప్రపంచ వారసత్వ వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇంటాక్‌ కన్వీనర్‌ రామ్‌కుమార్‌, కవి రియాజుద్దీన్‌ ఆదివారం తెలిపారు. జిల్లా పురావస్తు, పర్యాటక శాఖలు, ఇంటాక్‌ సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల పాటూ సాగే ఈ వేడుకలను సోమవారం ఉదయం ఆర్ట్స్‌ కాలేజ్‌ వద్ద హెరిటేజ్‌ వాక్‌తో కలెక్టర్‌ గౌతమి ప్రారంభించనున్నారు. 21న కేఎస్‌ఎన్‌ డిగ్రీ కళాశాలలో పురాతన నాణేల ప్రదర్శన, 22న రోటరీ పాఠశాలలో విద్యార్థులకు తెలుగు శతక పద్య పఠన పోటీలు, 23న ఆర్ట్స్‌ కళాశాలలో యువతకు పద్య పఠన పోటీలు, 24న పీస్‌ మెమోరియల్‌ హాల్‌లో చిత్ర లేఖన పోటీలు, 25న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సీనియర్‌ రచయిత డాక్టర్‌ పతికి రమేష్‌ నారాయణ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, 26న ఎస్‌ఎస్‌బీఎన్‌ కళాశాలలో వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయి. ఉమ్మడి అనంత జిల్లా చరిత్రను ప్రతిబింబించేటా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఇంటాక్‌ ప్రతినిధులు తెలిపారు.

మహనీయుడు సత్యసాయి

- మహిళా సాధికారతకు బాబా చేసిన కృషి శ్లాఘనీయం
- కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే
- ప్రశాంతి నిలయంలో ఘనంగా మహిళా దినోత్సవం



పూజలందుకున్న సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరాంబ





జ్యోతి ప్రజ్వలనతో మహిళా దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే, ప్రత్యేక అలంకరణలో సత్యసాయి మహాసమాధి

ప్రశాంతి నిలయం: మహిళా సాధికారతకు పాటు పడిన మహనీయుడు సత్యసాయి అని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే కొనియాడారు. సత్యసాయి 98వ జయంత్యుత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్‌ సభా మందిరంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేంద్రమంత్రి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళ అంటే అబల కాదని, లోకాన్ని తీర్చిదిద్దే దివ్య శక్తి అని సత్యసాయి చెప్పేవారని గుర్తు చేశారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమలను బోధిస్తూ మానవాళిని సన్మార్గంలో నడిపిన సమతామూర్తి అని శ్లాఘించారు. అభాగ్యులను ఎంతో ఆదరించారన్నారు. 90వ దశకంలోనే మహిళలను విద్యావంతుల్ని చేసేందుకు అనంతపురం మహిళా క్యాంపస్‌ను ప్రారంభించారని గుర్తు చేశారు. నేడు మహిళలు టీచర్లుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా, యుద్ధ విమానాలు నడిపే పైలట్లుగా రాణిస్తుండడమే కాకుండా రాజకీయాల్లోనూ తమదైన శైలిలో దూసుకుపోతుండడం గర్వకారణమన్నారు. ఎందరో మహిళలు వాణిజ్య దిగ్గజాలుగా పేరు గడించారని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. అనంతరం గౌరవ అతిథులుగా వేడుకల్లో పాల్గొన్న మైసూరు రాజమాత ప్రమోదాదేవి, సత్యసాయి గ్లోబల్‌ కౌన్సిల్‌ యూరోపియన్‌ విభాగం సలహాదారు పెట్రా కలినోస్కీలు సత్యసాయితో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. విద్యార్థులు సత్యసాయిని కీర్తిస్తూ సంగీత కచేరీ నిర్వహించారు. అంతకుముందు సత్యసాయి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినులు వేదపఠనం చేశారు. సత్యసాయిని కీర్తిస్తూ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ హయ్యర్‌ లర్నింగ్‌ విద్యార్థులు నాదస్వరం వాయించగా, పూర్ణకుంభాలు, బ్రాస్‌ బ్యాండ్‌తో సత్యసాయి హయ్యర్‌ సెకెండరీ, అనంతపురం మహిళా క్యాంపస్‌ విద్యార్థినులు చేసిన మార్చ్‌ఫాస్ట్‌ ఆకట్టుకుంది. కార్యక్రమంలో సత్యసాయి సెంట్రల్‌ ట్రస్ట్‌ మేనేజింగ్‌ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌ రాజు, ఆయన సతీమణి హిమవాహిని రత్నాకర్‌, చక్రవర్తి, సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధి మాధురి నాగానంద, సత్యసాయి అనంతపురం మహిళా క్యాంపస్‌ ప్రిన్సిపాల్‌ రాజేశ్వరిపాటిల్‌ తదితరులు పాల్గొన్నారు.



వేదపఠనం చేస్తున్న విద్యార్థినులు

క్యాథ్‌ ల్యాబ్‌ ప్రారంభం



ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌జే రత్నాకర్‌ రాజు, చక్రవర్తి తదితరులు

ప్రశాంతి నిలయం: సత్యసాయి ఇన్‌స్టిట్యూట్‌ ఆఫ్‌ హయ్యర్‌ మెడికల్‌ సైన్సెస్‌, ప్రశాంతి గ్రాం (సిమ్స్‌) కార్డియాలజీ విభాగంలో సుమారు రూ. 4.2 కోట్లతో ఏర్పాటు చేసిన నూతన క్యాథ్‌ ల్యాబ్‌ను సత్యసాయి సెంట్రల్‌ ట్రస్ట్‌ మేనేజింగ్‌ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌ రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్యం అందించేందుకు సత్యసాయి ట్రస్ట్‌ కృషి చేస్తోందన్నారు. క్యాథ్‌ ల్యాబ్‌లో కార్డియో వాస్క్యులర్‌ వ్యాధి సంబంధిత పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించవచ్చన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్‌ సభ్యుడు చక్రవర్తి, నాగానంద, ఆల్‌ ఇండియా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు నిమిష్‌ పాండే, సిమ్స్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ గురుమూర్తి, కార్డియాలజీ హెచ్‌ఓడీ డాక్టర్‌ అయ్యర్‌ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

తలుపుల: జిల్లా ప్రాజెక్ట్‌ ఇంజినీర్‌-5జీ నెట్‌వర్క్‌ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు జేసీఓ చంద్రకళ ఆదివారం తెలిపారు. రామగిరిలోని వైటీసీ బిల్డింగ్‌లో ఆరు నెలల పాటు శిక్షణ ఉంటుంది. డిగ్రీ, బీటెక్‌, పాలిటెక్నిక్‌ పూర్తి చేసిన వారు అర్హులు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 23వ తేదీలోపు సంప్రదించాలి. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. పూర్తి వివరాలకు 77021 00241లో సంప్రదించవచ్చు.

అంబరం.. గుడికట్ల సంబరం



గొరవయ్యల సందడి



స్వాముల ఊరేగింపు



పెద్ద సంఖ్యలో హాజరైన కురుబలు



నాయకులతో కలిసి ఐక్యత చాటుతున్న మంత్రి ఉషశ్రీచరణ్‌, ఎంపీ గోరంట్ల మాధవ్‌, ఎమ్మెల్యే శంకరనారాయణ, వైఎస్సార్‌ సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, తదితరులు

- భారీగా తరలివచ్చిన కురుబలు
- శోభాయమానంగా స్వాముల ఊరేగింపు
- హాజరైన కురుబ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు

అనంతపురం టౌన్‌/ టవర్‌ క్లాక్‌: కురుబలు ‘మన గుడికట్లు..మన సంప్రదాయాలు’ పేరుతో అనంతపురం వేదికగా నిర్వహించిన గుడికట్ల సంబరాలు అంబరమంటాయి. భారీ ఎత్తున తరలివచ్చిన కురుబలు తమ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, ఐక్యత, సఖ్యతను చాటారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి కురుబలు ఇలవేల్పులైన 250 స్వాములను ప్రత్యేక వాహనాల్లో కొలువుదీర్చి శనివారం సాయంత్రం నుంచే అనంతపురం శివారులోని ఇంటెల్‌ కళాశాల సమీపంలోకి చేరుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి స్వాముల ప్రదర్శన అట్టహాసంగా సాగింది. ఉరుములు, వాయిద్యాలు, డీజే సౌండ్‌, మరగాళ్లు, గొరవయ్యలు తదితర కళాకారుల ప్రదర్శనల నడుమ స్వాముల ఊరేగింపు శోభాయమానంగా మొదలైంది. కళ్యాణదుర్గం రోడ్డు మీదుగా నడిమివంక, క్లాక్‌టవర్‌, సప్తగిరి సర్కిల్‌, పాతూరు మీదుగా గుడికట్ల సంబరాల వేదిక ఏర్పాటు చేసిన కొత్తూరు ప్రభుత్వ జూనియర్‌ కళాశాల మైదానం వరకు ర్యాలీ సాగింది. అక్కడ గుడికట్ల (ఇలవేల్పు) స్వాములన్నీ కొలువుదీరాయి. 30 ఏళ్ల తర్వాత జరిగిన గుడికట్ల సంబరాలకు ఆడ, మగ, పిల్లలు, పెద్దలు తేడా లేకుండా తరలివచ్చిన కురుబ కులస్తులు స్వాములను దర్శించి తరించారు. జిల్లా కురుబ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక హెలికాప్టర్‌తో గగనతలం నుంచి స్వాములపై పూల వర్షం కురిపించారు. ఈ అపూర్వ ఘట్టాన్ని కురుబలు ఫొటోలు, వీడియోల్లో బంధించి దాచుకున్నారు. జై కురుబ.. జైజై కురుబ అంటూ చేసిన నినాదాలు ప్రతిధ్వనించాయి.

- గుడికట్ల సంబరాల వేదిక వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జానపద గేయాలతోపాటు ‘కురబరో.. నేను కురుబరో’ అనే డీజే పాటలు కురుబల్లో ఉత్సాహం నింపాయి. ఈ పాటకు ప్రజాప్రతినిధులతోపాటు కురుబ సంఘం నాయకులు నృత్యాలు చేశారు. ఇదే స్ఫూర్తితో కురుబలు అన్ని రంగాల్లోనూ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.



హెలికాప్టర్‌ నుంచి పూలవర్షం కురిపిస్తున్న దృశ్యం

ప్రముఖుల హాజరు..
గుడికట్ల సంబరాలకు ప్రజాప్రతినిధులు, కురుబ సంఘం నేతలు, ప్రముఖులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మంత్రి ఉషశ్రీ చరణ్‌, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్‌, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారధి, మాజీ మేయర్‌ రాగే పరశురాం, కురుబ కార్పొరేషన్‌ చైర్మన్‌ కోటి సూర్యప్రకాష్‌బాబు, మాజీ చైర్‌పర్సన్‌ సవితమ్మ, వైఎస్సార్‌సీపీ హిందూపురం సమన్వయకర్త దీపిక, కురుబ సంఘం మహిళా అధ్యక్షురాలు బిల్లే శివబాల, విశ్రాంత జడ్జి కిష్టప్ప, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు రాజహంస శ్రీనివాసులు, నెమలివరం ఈశ్వరయ్య, కేటీ శ్రీధర్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆపత్కాలంలోనూ అండ

- నాలుగేళ్లుగా వర్షాలే వర్షాలు
- ఈ ఏడాది కరుణించని వరుణుడు
- పేదలకు అండగా నిలిచేలా సర్కారు చర్యలు
- కరువు మండలాల్లో ఉపాధి పనిదినాల పెంపు
- గతంలో ఎన్నడూ ఇలా ఆదుకోలేదని ప్రజల హర్షం



చెరువులో పూడిక తీస్తున్న కూలీలు (ఫైల్‌)

పుట్టపర్తి అర్బన్‌: కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకోలేదు. పేదలను ఆదుకునేందుకు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ముందడుగు వేశారు. గతంలో నిత్యం క్షామం తాండవించినా కరువు మండలాలను ప్రకటించడం మినహా అప్పటి ప్రభుత్వాలు పేద ప్రజలను ఆదుకున్న దాఖలాలు లేవు. అందుకు భిన్నంగా కరువు మండలాలను ప్రకటించిన వెంటనే ఆ ప్రాంతాల్లో ఉన్న వేలాది కుటుంబాలకు వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం ఉపాధి హామీ పని దినాలు పెంచింది. ప్రజలు ఎక్కడికీ వలస వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆపత్కాలంలోనూ అండగా నిలిచేందుకు సిద్ధమైంది.

జిల్లాలో 21 కరువు మండలాలు..
జిల్లాలో 3.2 లక్షల రైతు కుటుంబాలు ఉన్నాయి. తీవ్ర వర్షాభావం నెలకొన్న ఎన్‌పీ కుంట, మడకశిర, అమరాపురం, గుడిబండ, రొళ్ల, అగళి, పరిగి, కనగానపల్లి, ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, తలుపుల, బుక్కపట్నం, కొత్తచెరువు, రొద్దం, గోరంట్ల, సోమందేపల్లి, హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు తదితర 21 మండలాలను ప్రభుత్వం కరువు ప్రాంతాలుగా ప్రకటించింది. ఆయా మండలాల్లోని పేద కుటుంబాలకు ఉపాధి పనులు 100 నుంచి 150 రోజులకు పెంచింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సోమవారం నుంచి యుద్ధ ప్రాతిపదికన పనులు కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సన్నద్ధమయ్యారు.

వర్షపు నీటి నిల్వకు ప్రాధాన్యం
వర్షపు నీరు నిల్వ ఉంచే పనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు. చెరువులు, కుంటలు, సప్లయి ఛానళ్లు, ఫీడర్‌ ఛానళ్లలో పూడికతీత పనులు, కొండ చుట్టూ ట్రెంచ్‌లు, పొలం సరిహద్దు కందకాలు, తోటల్లో రింగ్‌ ట్రెంచ్‌లు, శ్మశానవాటికలు, పొలాల రోడ్లకు మట్టి పనులు, కమ్యూనిటీ సక్‌ పిట్‌లు, భూసారం పోకుండా ట్రెంచ్‌ పనులు కల్పించనున్నట్లు తెలిపారు. దీంతోపాటు జగనన్న కాలనీల్లో సోక్‌ పిట్‌లు, ఇళ్లు నిర్మించుకునే పేదలకు నిర్మాణ పనులకు 90 రోజుల కూలీ అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

మొదటి రోజు 70 వేల మందికి పని!
జిల్లాలో జాబ్‌ కార్డులు కలిగిన కుటుంబాలు సుమారు 1.51 లక్షల దాకా ఉన్నాయి. 2.69 లక్షల మంది కూలీలు ఉన్నారు. మొదటి రోజు సోమవారం నుంచే కనీసం 70 వేల మందికి పనులు కల్పించే విధంగా వివిధ పనులను సిబ్బంది గుర్తించారు. క్రమంగా ఈ సంఖ్య పెంచేలా చర్యలు చేపట్టనున్నారు.

సంతోషంగా ఉంది



ఉపాధి పని దినాలు పెంచడం సంతోష కరం. కూలీలకు వ్యవసాయ పనులు ముగియగానే ఉపాధి పనులు ఆదుకుంటున్నాయి. వర్షాలు బాగా పడడంతో నాలుగేళ్ల వ్యవసాయ పనుల్లో బిజీగా గడిపిన రైతులు, రైతు కూలీలు ప్రస్తుతం ఉపాధి పనులపై ఆధారపడాల్సి వచ్చింది.

– నాగలక్ష్మి, ఉపాధి కూలీ, ఓడీచెరువు

సీఎం జగన్‌కే పేదలను ఆదుకునే శక్తి



రాష్ట్రంలో పేదలను ఆదుకునే శక్తి ఒక్క సీఎం వైఎస్‌ జగన్‌కే ఉంది. బుక్కపట్నం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించారు. పనులు పెంచారు. సీఎం జగన్‌కు ప్రజలందరి తరఫునా కృతజ్ఞతలు.

– నాగరాజు, బుక్కపట్నం

అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం



అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించి వలసలు నివారిస్తాం. గ్రామాల్లో ఇప్పటికే పనులు చేయడానికి ప్రాంతాలను గుర్తించాము. మొదటి రోజు కనీసం 70 వేల మందికి పనులు కల్పిస్తాం. ఇప్పటికే సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాం.

– విజయేంద్ర ప్రసాద్‌, డ్వామా పీడీ

హత్య కేసులో నిందితుల అరెస్ట్‌

కదిరి టౌన్‌: కదిరిలోని నిజాంవలీ కాలనీలో ఈ నెల 14న చోటు చేసుకున్న హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్‌ చేశారు. వివరాలను ఆదివారం సీఐ నారాయణరెడ్డి వెల్లడించారు. నిజాంవలీ కాలనీలోని పుట్టగడ్డ వీధిలో నివాసముంటున్న ఆటో డ్రైవర్‌ రామాంజనేయులు ఇంట్లో ఈ నెల 14న దేరంగుల శ్రీకాంత్‌ను హత్య చేసిన విషయం తెలిసిందే. రామాంజనేయులు భార్యపై కన్నేసిన శ్రీకాంత్‌ తరచూ తన కోరిక తీర్చమంటూ ఆమెను వేధింపులకు గురిచేస్తుండేవాడు. ఈ విషయాన్ని భర్తకు బాధితురాలు తెలిపింది. దీంతో పథకం ప్రకారం ఈ నెల 14న శ్రీకాంత్‌ను ఇంటికి ఆహ్వానించిన వారు రోకలి బండతో బాది హతమార్చి పరారయ్యారు. హతుడి భార్య పావని ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు బృందాలుగా విడిపోయి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఆదివారం పట్టణ శివారులోని కొలేపల్లి వద్ద ఉన్న దంపతులను గుర్తించి పోలీసులు అరెస్ట్‌ చేశారు.

కృతజ్ఞతలు



19-11-2023వ తేదిన ఆదివారం అనంతపురం పట్టణంలో జరిగిన ప్రతిష్టాత్మకముగా కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన గుడికట్ల సంబరాలకు రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి కురుబ కులస్థులకు, గుడికట్లకు, కుల గురువులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము.

రాజహంస శ్రీనివాసులు
జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు, అనంతపురము.

క్లుప్తంగా

మున్సిపల్ కార్మికుడి దుర్మరణం


మృతుడు తాహీర్

హిందూపురం అర్బన్: స్థానిక పురపాలక సంఘం నీటి పారుదల విభాగంలో పనిచేస్తున్న కార్మికుడు తాహీర్(24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గొల్లపల్లి రిజర్వాయర్ నీటి సరఫరా విభాగానికి సంబంధించి కొట్నూరు వద్ద ఏర్పాటు చేసిన సంపు వద్ద ఆయన విధులు నిర్వర్తించేవారు. శనివారం రాత్రి 10 గంటల తర్వాత హిందూపురంలో భోజనం ముగించుకుని విధులకు వెళుతూ కొట్నూరు చెరువు మలుపు వద్దకు చేరుకోగానే ఎదురుగా వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొంది. ఘటనలో అక్కడికక్కడే తాహీర్ మృతిచెందాడు. ఘటనపై ఎస్ఐ హరూన్‌బాషా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

కిలో గంజాయి స్వాధీనం

పెనుకొండ: అక్రమంగా గంజాయి తరలిస్తూ ఐదుగురు పట్టుబడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు... ఆదివారం ఉదయం పెనుకొండలోని షీప్ ఫారం వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. అటుగా వచ్చిన వాహనంలో కిలో గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేశారు. గంజాయి తరలిస్తున్న కర్ణాటకలోని చెళ్లకెరకు చెందిన నలుగురితో పాటు రాయదుర్గం ప్రాంతానికి చెందిన వ్యక్తి ఉన్నట్లు సమాచారం.

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు అనంత క్రీడాకారులు

అనంతపురం: జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు అనంత క్రీడాకారులు అర్హత సాధించారు. కర్నూలు జిల్లా నంద్యాలలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించిన ఏడుగురు విద్యార్థులు ప్రతిభ చాటి బంగారు పతకాలు దక్కించుకుని, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో పి. పుష్పలత, ఎం.చేతన, ఎస్.నాగవర్షిత, బి.సాయిగీత, ఎస్ఎన్ ప్రణవ్‌కుమార్, కె.చిన్మయి, బీవీ శివకుమార్, పి.నవనీత్ ఉన్నారు. అలాగే కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్–17 ఖోఖో పోటీల్లో ప్రతిభ చాటిన కె.సంధ్య జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

యువకుడి ఆత్మహత్య

గుత్తి: జీవితంపై విరక్తితో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లికి చెందిన గోవిందు, కనక మహాలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు నాలుగేళ్ల క్రితం మృతి చెందాడు. ఉద్యోగం రాకపోవడంతో పాటు రెండో కుమారుడు సునీల్‌కుమార్ (32) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చివరకు తనలో తానే మాట్లాడుకునేవాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన సునీల్‌కుమార్... ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. కుటుంబసభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స అందేలోపు మరణించాడు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


సాయి ప్రేమామృతం నృత్యరూపకంలో పాల్గొన్న చిన్నారులు


సంగీత విభావరి నిర్వహిస్తున్న సుధారఘునాథన్ బృందం


నృత్యరూపకంలోని ఓ సన్నివేశం

● అలరించిన 'సాయి వైభవం'

ప్రశాంతి నిలయం: సత్యసాయి అవతార వైభవాన్ని వివరిస్తూ శ్రీసత్యసాయి విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యరూపకం ఆకట్టుకుంది. సత్యసాయి 98వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ప్రముఖ సంగీత విద్వాంసురాలు సుధా రఘునాథన్... సంగీత విభావరి నిర్వహించారు. చక్కటి భక్తిగీతాలతో భక్తులను అలరించారు. అనంతరం 'సాయి ప్రేమావతారం' పేరుతో శ్రీసత్యసాయి హయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకం మంత్రముగ్ధులను చేసింది.


సాంస్కృతిక నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు

చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

యాడికి: చోరీ కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ గురుప్రసాదరెడ్డి వెల్లడించారు. ఆదివారం సాయంత్రం రాయలచెరువు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఈ నెల 3న యాడికి మండలం కూర్మాజీపేటలో, ఈ నెల 14న తాడిపత్రిలో చోరీ చేసినట్లుగా అంగీకరించారు. నిందితులను యాడికి నివాసి రాజకుళ్లాయప్పఅలియాస్ రాజు, అనంతపురానికి చెందిన ఇబ్రహీంగా గుర్తించారు. వీరిలో రాజు గతంలో కర్ణాటకలోని కుడితిని పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ కేసులో అక్కడి పోలీసులకు పట్టుబడి ఏడాది పాటు జైలు జీవితం గడిపాడు. అనంతరం అనంతపురానికి చేరుకుని బేల్దారి పనులు చేసుకునేవాడు. ఈ క్రమంలో తనకు పరిచయమైన ఇబ్రహీంతో కలసి వ్యసనాలకు బానిసయ్యాడు. తమ వ్యసనాలు తీర్చుకునేందుకు అవసరమైన డబ్బు కోసం చోరీలను మార్గంగా ఎంచుకున్నారు. ఈ క్రమంలో కూర్మాజీపేట, తాడిపత్రిలో చోరీ చేశారు. వీరి నుంచి ఆరు తులాల బంగారు నగలు, 30 తులాల వెండి స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.


నిందితులను అరెస్ట్ చూపుతున్న పోలీసులు


పాఠశాలలో కలసిన పూర్వ విద్యార్థులు

● అ'పూర్వ' కలయిక

పుట్టపర్తి అర్బన్: మండలంలోని నిడిమామిడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1984–85, 1985–86లో మొదటి, రెండవ బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు అదే పాఠశాల వేదికగా ఆదివారం సందడి చేశారు. పిల్లాపాపలు, మనువళ్లు, మనువరాళ్లతో కలసి చిన్ననాటి మిత్రులతో సరదాగా గడిపారు. బడి ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలు మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అప్పట్లో తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులు వెంకటప్ప, నబీసాహెబ్, వెంకటరాముడు, ఇస్మాయిల్‌ను ఘనంగా సత్కరించారు. మృతి చెందిన నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణమూర్తి, శివయ్య కుటుంబసభ్యులను సత్కరించి కృతజ్ఞతలు చాటుకున్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి, వివేకానంద కళాశాల కరస్పాండెంట్ రవీంద్ర రూ.లక్ష విరాళం అందజేశారు. మరో పూర్వ విద్యార్థి 20 కుర్చీలు వితరణ చేశారు. పూర్వ విద్యార్థులు యండ్లూరి ప్రభాకర్, శ్రీరాములు, వెంకటసాయి, కృష్ణమూర్తి తదితరులు ముందుండి కార్యక్రమాన్ని నడిపారు.

తల్లీ బిడ్డకు నాణ్యమైన వైద్యం

- సర్వజనాస్పత్రిలో లేబర్ ఎమర్జెన్సీ ఓటీ, మరో ఎస్ఎన్‌సీయూ ఏర్పాటు

అనంతపురం మెడికల్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. అనంతపురం సర్వజనాస్పత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోంది. ప్రధానంగా తల్లీ, బిడ్డలకందించే సేవల్లో మరింత నాణ్యతా ప్రమాణాలు పాటించేందుకు గైనిక్, చిన్నపిల్లల విభాగాలను బలోపేతం చేస్తోంది. హైరిస్క్ గర్భిణులకు సకాలంలో సిజేరియన్ చేసేందుకు నూతన ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశారు. అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అబ్‌స్ట్రిక్స్ అండ్ గైనకాలజీ మార్గదర్శకాల ప్రకారం నెలలు నిండిన, నొప్పులు వచ్చిన హైరిస్క్ కేసుకు 20 నిమిషాల వ్యవధిలో సిజేరియన్ జరగాల్సి ఉంటుంది. గతంలో అక్యూట్ మెడికల్ కేర్ (ఏఎంసీ) యూనిట్‌లో ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్ ఉండేది. నూతన ఆపరేషన్ థియేటర్‌ను లేబర్ వార్డుకు ఆనుకుని ఏర్పాటు చేశారు. కష్టతరమైన కేసును 5 నుంచి 10 నిమిషాల వ్యవధిలో థియేటర్‌కు తరలించి సిజేరియన్ చేసే సదుపాయం ఉంది. గతంలో కలెక్టర్ మినరల్ ఫండ్ రూ.56 లక్షలతో థియేటర్‌ను నిర్మించగా, అందులో పరికరాల కొనుగోలుకు ఎంపీ తలారి రంగయ్య రూ.20 లక్షలు కేటాయించారు. ప్రస్తుతం ఆపరేషన్ థియేటర్‌లో గర్భిణులకు సేవలందుతున్నాయి.

మరో 20 పడకలతో ఎస్ఎన్‌సీయూ

ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఇప్పటికే 20 పడకల సామర్థ్యంలో నవజాత శిశు కేంద్రం (ఎస్ఎన్‌సీయూ) ఉంది. ఇక్కడ బరువు తక్కువ, జాండీస్, సెప్సిస్ (ఇన్ఫెక్షన్), తదితర సమస్యలతో ఉన్న నెలలోపు పసికందులకు ఫొటోథెరపీ, వార్మర్లలో ఉంచి సేవలందిస్తారు. సర్వజనాస్పత్రికి వివిధ ప్రాంతాల నుంచి పసికందులు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో వారికి మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. సర్వజనాస్పత్రికి మరో నవజాతా శిశు కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. ఎన్‌హెచ్ఎం నిధులు రూ.35 లక్షలతో పాటు ఇటీవల ప్రభుత్వం పునరుద్ధరణకు విడుదల చేసిన నిధుల నుంచి మరో రూ.7 లక్షలు వెచ్చించి ఎస్ఎన్‌సీయూ ఏర్పాటు చేశారు. ఎస్ఎన్‌సీయూ మరో వారం రోజుల్లో ప్రారంభం కానుంది.


ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్‌లో సిజేరియన్ చేసేందుకు వినియోగించే బెడ్

మెరుగైన సేవలు

ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్, ఎస్ఎన్‌సీయూ ఏర్పాటుతో తల్లీ బిడ్డలకు మెరుగైన వైద్య సేవలందుతాయి. ప్రైవేట్‌గా ఇటువంటి వైద్యం పొందాలంటే చాలా డబ్బు ఖర్చవుతుంది. ప్రభుత్వ చొరవతో ప్రజలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తాం. ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికీ మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు, సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజనాస్పత్రి

జనవాక్కు

అడిగిన వెంటనే సర్టిఫికెట్లిచ్చారు



నాకు 45 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ ఇంటి వద్దకే వచ్చి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలుంటే వైఎస్సార్ చేయూత పథకం లబ్ధి చేకూరుతుందని చెప్పాడు. అయితే ఆ సర్టిఫికెట్లు నా వద్ద లేవు. దీంతో ఊళ్లోనే జగనన్న సురక్ష కార్యక్రమం ఉంటుందని, ఆ రోజు సర్టిఫికెట్ ఇస్తారని చెప్పి వివరాలు తీసుకెళ్లాడు. జగనన్న సురక్ష కార్యక్రమం పెట్టిన రోజు వచ్చి చెప్పడంతో అక్కడికెళ్లా. నా పేరు పిలిచి మరీ ఆ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఒక్క పైసా కూడా తీసుకోలేదు. నాకెంతో సంతోషమైంది. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ పదికాలాల పాటు ఉండాలని కోరుకుంటున్నా.

– అశ్వత్థమ్మ, కల్లూరు, లేపాక్షి మండలం

ఉచితంగా సర్టిఫికెట్లు ఇచ్చారు



గతంలో మా పిల్లల చదువులకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం ఎమ్మార్వో ఆఫీసుతో పాటు మీ సేవ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చింది. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత మా ఇంటికి దగ్గరలో ఉన్న సచివాలయం ద్వారా సర్టిఫికెట్లు అందుకుంటున్నాం. ఇటీవల జగనన్న సురక్ష కార్యక్రమంలో అడిగిన వెంటనే నయా పైసా ఖర్చు లేకుండా ఇన్‌కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్‌ను ఉచితంగా అందజేశారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి ప్రభుత్వం కలకాలం ఉండాలి.

– మహబూబ్‌జాన్, ఎన్పీకుంట

లక్షాధికారినయ్యా



అద్దె ఇంట్లో ఉంటూ చాలా ఇబ్బందులు పడుతున్నాం. నవరత్నాలు–పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా టోల్‌గేట్‌కు సమీపంలోని జగనన్న లే అవుట్‌లో నాకు ఇంటి స్థలం కేటాయించారు. మార్కెట్ ధరతో పోల్చుకుంటే ఈ స్థలం కొన్ని రూ.లక్షలు విలువ చేస్తుంది. అంతేకాక ఆ స్థలంలో ఇల్లు కూడా కట్టిస్తున్నారు. మాలాంటి నిరుపేదలకు సొంతిల్లు కట్టించడం ద్వారా లక్షాధికారులను చేసిన సీఎం వైఎస్ జగనన్నకు రుణపడి ఉంటాం.

– ఎం.శైలజ, బిసలమానేపల్లి, లేపాక్షి మండలం

ఇంటికే వచ్చి చికిత్స చేశారు



నా వయసు 82 సంవత్సరాలు. ఒంట్లో నలతగా ఉన్నా పెద్దాసుపత్రికి వెళ్లాలేని పరిస్థితి. గత నెల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఆరోగ్య సిబ్బంది మా ఇంటికే వచ్చి వైద్య పరీక్షలు చేశారు. మళ్లీ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి పిలుచుకెళ్లి ఉచితంగా షుగర్, బీపీ, థైరాయిడ్, కంటి పరీక్షలు చేసి, మందులన్నీ ఉచితంగా ఇచ్చారు. తర్వాత అప్పుడప్పుడు ఇంటి వద్దకే వచ్చి అవసరమైన చికిత్స చేస్తున్నారు.

– బి.నారాయణమ్మ, మోడల్‌కాలనీ–1, హిందూపురం

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.10లక్షల విరాళం

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలో గ్రామ దేవత కొల్లాపురమ్మ ఆలయ నిర్మాణానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రూ.10లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు రాప్తాడు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గోవిందరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి, వీఆర్వో మహేష్ రెడ్డి, నాయకులు సత్యనారాయణరెడ్డి, పసల నరసింహారెడ్డి, ఎస్‌టీడీ శ్రీనివాసరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మంజు, తాతిరెడ్డి, ఓబిరెడ్డి, లక్ష్మీరెడ్డి, గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న తోపుదుర్తి రాజశేఖరరెడ్డి

కేసులో రాజీ కావాలంటూ బెదిరింపులు

అనంతపురం క్రైం: నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న అవివాహితను ప్రేమ పేరుతో మోసం చేసి శారీరక అవసరాలు తీర్చుకున్నారన్న ఫిర్యాదుపై 2020లో దిశ పోలీసులు నమోదు చేసిన కేసులో బాధితురాలికి బెదిరింపులు మొదలయ్యాయి. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఏఆర్ పీసీ సుధీర్‌ను రిమాండ్‌కు పంపారు. ప్రస్తుతం కోర్టు పరిధిలో విచారణలో ఉంది. ఈ నేపథ్యంలో కేసును వెనక్కు తీసుకోకపోతే చంపుతామని నిందితుడు బెదిరింపులకు దిగడంతో పోలీసు స్పందనలో మరోసారి బాధితురాలు ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు సుధీర్‌తో పాటు అతని తల్లిదండ్రులు, బంధువులు మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

పుట్టపర్తి టౌన్: ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు సెబ్ అధికారులు ఆదివారం చేపట్టిన తనిఖీల్లో 296 టెట్రాప్యాకెట్ల కర్ణాటక మద్యం పట్టుబడింది. తనకల్లు, హిందూపురం, మడకశిర సెబ్ స్టేషన్ల పరిధిలో నాలుగు కేసులు నమోదయ్యాయి.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

B.PHARMACY ADMISSIONS

■ ఫస్ట్ కౌన్సిలింగ్‌లో B.Pharmacy లో సీట్స్ రానివారికి 2nd కౌన్సిలింగ్‌లో Government సీట్స్ కోసం సంప్ర : జి. మురళీ, సెల్ : 9030661651, అనంతపురము. [A-2759]

NURSING ADMISSIONS

■ 2nd కౌన్సిలింగ్‌లో B.Sc. (నర్సింగ్) లో సీట్స్ రానివారికి 3rd కౌన్సిలింగ్‌లో Government సీట్స్ కోసం సంప్ర : జి. మురళీ, 9030661651, ATP. [A-2760]

REAL ESTATE

PLOT FOR SALE

■ శ్రీ SVR గ్రీన్ లాండ్స్ రాయలచెరువు హైవే ఆనుకొని గవర్నమెంట్ మోడల్ స్కూల్ దగ్గర (30x40) 2.75 సెంట్ల ప్లాటు కేవలం 2 లక్షలు మాత్రమే. చివరి తేది: Nov 30. రిజిస్ట్రేషన్ ఫ్రీ. 94907 63299 [L-798922]

మేఘన రెస్టారెంట్ సేల్

■ రన్నింగ్ లో వున్న రెస్టారెంట్‌ని అమ్మడానికి మేము సిద్ధంగా వున్నాము. కావాలి అనుకున్నవారు మాత్రమే కాల్ చేయండి. 9848596461, 7386019485. Bangalore highway, Raptadu (ATP). [A-1360]

SERVICES

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647 [V- 5962]

BUSINESS OFFER

■ విజయవంతమైన ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా రోజుకు 1000 – 5000 రూ॥లు సంపాదించు అవకాశం. ఫోన్ 8099111616 [HA-35477]

WANTED

■ WANTED TEACHERS : Telugu, English, Physics & Maths @ 25 km from Anantapur. Contact : Cell : 9553283519 [A-784455]

■ మా ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ టెలి కాలర్స్ కావలెను. Q:10th, జీతం:7000 to 15000 + ఇన్సెంటివ్స్. Cont:Cell:9133223529. [A-1364]

■ అనంతపూర్ మరియు ధర్మవరం నందు గల MNC కంపెనీలో Work చేయడానికి బాయ్స్ / గర్ల్స్, కావలెను. Cont:6281792344, ATP. [A-1363]

■ స్టార్ హోమ్ కేర్ HYD వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీ కేర్ ఇంటి / వంట పనికి స్త్రీ / పు కావలెను. జీతం : 18k -25k, రూం / భోజనం ఉచితం, ఏజెంట్ కమీషన్ కలదు. ఫోన్: 94904 82881, 86398 28228 [V- 797388]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221920]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221871]

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 9381975219 [H-793493]

■ నిరుద్యోగులకు శుభవార్త బెంగళూరు లో ఉన్న SLV హోమ్ నర్సింగ్ సర్వీస్ నందు పనిచేయుటకు 18 ఏళ్ల నుండి 45 ఏళ్ల వరకు మహిళలు, 18 ఏళ్ల నుండి 35 ఏళ్ల వరకు పురుషులు కావలెను. వసతి, భోజనంతో పాటు ట్రైనింగ్ ఇచ్చి ఒక నెలకు 12,000 నుండి 20,000 వరకు జీతం ఇవ్వబడును. ఆసక్తి కలవారు ఈ నెంబర్లను సంప్రదించవచ్చు. Ph: 9071106371, 9886922255 [HA-3313]

■ ATP లో జాబ్ చేయుటకు Q:10th-PG యువతీ యువకులకు క్రెడిట్ కార్డు సెక్షన్ లో బ్యాంకు జాబ్స్ కలవు. స్పాట్ జాయినింగ్. 9441185663, 9441977101. [A-1362]

■ ప్రముఖ BELL INFRA PROJECT కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఖచ్చితమైన ప్రారంభ జీతం : 15,000/- టీమ్‌తో సహా వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత. సెల్ : 9989452444. [A-784456]

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!
4 లైన్లు రూ॥ 270/-
అదనపు లైను రూ॥ 60/-
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846, 9243295650
DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587
GUNTAKAL : 9010223701
TADIPATRI : 9912220722
MADAKASIRA : 9010200238
KADIRI : 9010593486
RAYADURG : 9010470185

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెస్సు... లెస్సు!

- గ్రంథాలయ పన్నుల చెల్లింపుల్లో ఉదాసీనత
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేరుకుపోయిన రూ.20.09 కోట్ల బకాయిలు


అనంతపురంలోని గ్రంథాలయం

అనంతపురం: సెస్సు చెల్లింపులో స్థానిక సంస్థల ఉదాసీనత గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి అడ్డంకిగా మారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి గ్రంథాలయ పన్నును పట్టణాలు, పంచాయతీలతో పాటు నగర పాలక సంస్థ అధికారులు వసూలు చేస్తున్నా.... వాస్తవానికి ఆ పన్ను గ్రంథాలయ సంస్థకు చేరవేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫలితంగా గ్రంథాలయాల అభివృద్ధి కుంటుపడుతోంది. మౌలిక వసతుల కల్పనకు మృగ్యమవుతోంది. గ్రంథాలయాలకు వస్తున్న వారంతా నిరుద్యోగులు, విద్యార్థులే. వీరికి పోటీ పరీక్షల సామగ్రి, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచి, వారి ఉన్నతికి మార్గం సుగమం చేయాల్సిన బాధ్యత గ్రంథాలయ సంస్థపై ఉంది. అయితే స్థానిక సంస్థలు వసూలు చేసుకున్న సెస్సు జమ కాకపోవడంతో దీనిపై స్పష్టమైన చర్యలు చేపట్టలేకపోతున్నారు. ఫలితంగా జిల్లాలో గ్రంథాలయాలు నీరసించిపోతున్నాయి. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, నగర కార్పొరేషన్ వద్ద గ్రంథాలయ సంస్థ సెస్సు బకాయిలు కొండలా పేరుకుపోతున్నాయి. ఏ ఆర్థిక సంవత్సరంలోనూ పూర్తిగా సెస్సులు చెల్లించకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

బకాయిలు రూ. కోట్లలోనే

అనంతపురం జిల్లా పరిధిలోని నగర కార్పొరేషన్, గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి(మునిసిపాలిటీ), కళ్యాణదుర్గం నగర పంచాయతీ, పామిడి గ్రామంతో పాటు శ్రీ సత్యసాయి జిల్లాలో ధర్మవరం, హిందూపురం, కదిరి, పుట్టపర్తి, మడకశిర నగర పంచాయతీల్లో సెస్సు బకాయిలు మొత్తం రూ.20.09 కోట్లకు చేరుకున్నాయి. జిల్లాలో గ్రంథాలయాల నిర్వహణకు ఆర్థిక మూలాధారం ఈ సెస్సు మాత్రమే కావడం గమనార్హం. ప్రజల నుంచి గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, నగర కార్పొరేషన్ అధికారులు వసూలు చేసే పన్నుల్లో కొంత గ్రంథాలయ సెస్సు కింద చెల్లించాల్సి ఉంటుంది. రూ.100కు రూ.8 చొప్పున గ్రంథాలయ సెస్సు వసూలు చేస్తున్నట్లుగా ప్రజలకు ఇచ్చిన రసీదుల్లోనూ ఆయా అధికారులు స్పష్టంగా పేర్కొంటున్నారు. అయితే సెస్సు వసూలు చేసుకుంటున్న స్థానిక సంస్థలు మాత్రం దానిని గ్రంథాలయ సంస్థకు చెల్లించడం లేదు.

2007 నుంచి ఇప్పటి వరకూ అనంతపురం జిల్లాలో పేరుకుపోయిన బకాయిలు ఇలా	
ప్రాంతం	బకాయి మొత్తం
అనంతపురం	రూ.5,24,83,875
గుత్తి	రూ.89,16,981
గుంతకల్లు	రూ.1,62,99,801
రాయదుర్గం	రూ.69,73,075
తాడిపత్రి	రూ.82,48,089
కళ్యాణదుర్గం	రూ.27, 23,246
పామిడి	రూ.23,52,244
మొత్తం	రూ.13,43,82,676

2007 నుంచి ఇప్పటి వరకూ శ్రీసత్యసాయి జిల్లాలో పేరుకుపోయిన బకాయిలు ఇలా	
ధర్మవరం	రూ.1,69,32,112
హిందూపురం	రూ.1,75,12,458
కదిరి	రూ.94,45,648
పుట్టపర్తి	రూ.27,74,124
మడకశిర	రూ.13,80,495
మొత్తం	రూ.4,80,44,837

నోటీసులు ఇస్తూనే ఉన్నాం

గ్రంథాలయ సంస్థకు బకాయిపడ్డ సెస్సు చెల్లించాలంటూ స్థానిక సంస్థలకు నోటీసులు ఇస్తూనే ఉన్నాం. ఇదే అంశంపై పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులను కలసి విన్నవించాం. స్థానిక సంస్థలు వసూలు చేసుకుంటున్న సెస్సు చెల్లిస్తే గ్రంథాలయాల అభివృద్ధి సాధ్యమవుతుంది. గ్రంథాలయాల స్థాయి కూడా పెంచేందుకు మార్గం సుగమమవుతుంది. సెస్సు చెల్లింపునకు స్థానిక సంస్థలు సహకరించాలి.

–ఎల్ఎం ఉమాదేవి, చైర్‌పర్సన్, జిల్లా గ్రంథాలయ సంస్థ